# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 5
31-1-1986
శుక్రవారం
12 పేజీలు: రూపాయి


# పనికంటే ప్రకటనలే ఎన్టీఆర్‌కి ప్రధానమా?

మా హైదరాబాదు విలేఖరి

భారతదేశంపార్టీ ఏర్పాటు ప్రతిపాదన వల్లనైతేమి, జనాకర్షణ విధానాల జోరు కారణంగానేమి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుపట్ల, ఆయనను ఇంత కాలం నెత్తిన ఎక్కించుకొని ఊరేగిన మిత్రపక్షాలవారు తీవ్ర వైముఖ్యతను ప్రదర్శిస్తున్నారు. సి. పి. ఎం. తప్ప మిగతా మిత్రపక్షాలకు రామారావుపట్ల భ్రమలు తొలగిపోయినట్లుగా విదితమవుతున్నది. హైదరాబాద్ నగర కార్పొరేషన్ ఎన్నికల్లో ఒక్క సి. పి. ఎం. మాత్రం ఆబగావెళ్ళి తెలుగుదేశంతో పొత్తుపెట్టుకోగా మిగతా మిత్రపక్షాలవారు విడివిడిగా పోటీచేస్తుండడం విశేషం.

భారతదేశంపార్టీ పెడతాను-పెడతాను అని పదేపదే ముఖ్యమంత్రి గోలచేస్తుండడం కారణంగా జాతీయప్రతిపక్షాల నాయకులు ఎన్. టి. ఆర్. ను తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇటీవల మహానాడు సందర్భంగా ఎలాగైనా భారతదేశంపార్టీ పెట్టాలని ప్రయత్నించి అది సాధ్యంకాక వివిధపార్టీల ఫోరంను స్థాపించవలసి రావడం ప్రతిపక్షాల సహకారం దొరకక పోవడంవల్లనే అని చెప్పుకోవచ్చు. ఈ ఫోరం కాంగ్రెస్ (ఐ) కి ప్రత్యామ్నాయ పార్టీగా రూపుదిద్దుకోగలదని అతర్వాత తెలుగుదేశం నాయకులు డంబాలు పలుకుతూ చేసిన ప్రకటనలను ప్రతిపక్షాలు వ్యతిరేకించి నీరుకార్చాయి. ప్రాంతీయ పార్టీల ఫోరంకాని, ఫెడరల్ పార్టీకాని కాంగ్రెస్ (ఐ) కి ప్రత్యామ్నాయంకాదని ఉభయ కమ్యూనిస్టులతోసహా అన్ని కాంగ్రెసేతర ప్రతిపక్షాలు ప్రకటించడంతో ముఖ్యమంత్రి చేసిన ప్రయత్నం వృథాఅయింది. ఇప్పుడిహ ఫోరంవున్నా నామమాత్రంగానే వుంటుంది. తె. దే. నాయకులు భారతదేశంపార్టీఅంటూమొండికేస్తే అదివిచ్ఛిన్నమవుతుందని జాతీయ ప్రతిపక్ష ప్రముఖుడొకరు చెప్పారు. గత మార్చి అసెంబ్లీ ఎన్నికలతర్వాత భారతదేశంపార్టీ పెడతాను అని ముఖ్యమంత్రి ఎన్నిసార్లు రంకెలువేస్తు

—కొరవ 12వ పేజీలో

# "నేను ప్రధాని అవుతానా?- బ్రతికుండగా ఢోకాలేదు"!

## ఎన్టీఆర్ ప్రశ్న- జ్యోతిష్యుల జవాబు

ప్రధాని పదవిపై కన్నుపడినందువల్లనే ముఖ్యమంత్రి రామారావు భారతదేశంపార్టీ స్థాపించాలని ప్రయత్నాలు చేస్తున్నారనే విషయం అందరికీ తెలిసిందే. అయితే భారతదేశం పార్టీ స్థాపన రోజురోజుకు గగనకుసుమవుతున్నప్పటికి ప్రధాని పదవిపై ఆయన ఆశ వీడిపోనట్లు కనిపిస్తున్నది. పైగా ఆ పదవిపై రోజురోజుకు ఆశలు పెరుగుతున్నాయనికూడా అనుకోవచ్చు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన జ్యోతిష్యుల సమావేశానికి రామారావు ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా కొందరు జ్యోతిష్యులు ప్రతినిధి వర్గంగా మెమోరాండం ఇవ్వడానికి తెల్లవారు జామున నాలుగు గంటలకు ఆయన ఇంటికి వెళ్లి కలుసుకున్నారు. జ్యోతిష్యుల మెమోరాండం స్వీకరించిన తర్వాత నేను ప్రధానిని అవుతానాఅని ముఖ్యమంత్రి వారిని ప్రశ్నించారట. అటువంటి యోగంలేదని ముఖం మీద సూటిగా చెప్పడానికి బదులుగా బ్రతికుండగా మీకు ఢోకాలేదనిచెప్పి జ్యోతిష్యులు ఆయనను సంతృప్తిపరిచారట. రాజీవగాంధీ ప్రధానిగా కొనసాగడం గురించికూడా ముఖ్యమంత్రి వాకబు చేయగా అక్టోబరులోగా ఆయనకు ప్రాణాపాయం సంభవిస్తుందని వారు చెప్పినట్లు తెలిసింది. అక్టోబరులో తులారాసిలోకి ప్రవేశిస్తున్నందువల్లనే రాజీవగాంధీకి గండంవుందని, వారు సూత్రీకరించారని వాస్తవానికి ముఖ్యమంత్రికికూడా ఇందుమించు అదేసమయంలో తులారాసిలోకి ప్రవేశిస్తున్నందువల్ల ఆరోగ్యానికి భంగం వాటిల్లేప్రమాదం వున్నప్పటికీ ఆ విషయంచెప్పకుండా బ్రతికుండగా మీకు ఢోకాలేదనిచెప్పి జ్యోతిష్యులు తప్పించుకున్నారని తెలిసింది. ★


**What's the best recommendation you can make when you are asked ABOUT COLOUR T. V.**

# 'PRIYAANKA' model 1365

**Mfd. By M/s. CIRCARS MICRO ELECTRONICS (Pvt.) LTD., NELLORE**

A SET-UP AT DISTRICT / VILLAGE LEVEL
A Colour TV with JAPANIES TECHNOLOGY - Interfaced with INDIAN TECHNOLOGY



PRIYAANKA Model No. NEC 1365 Colour TV 20''



BALAJEE Monomax-14 Portable B W

Also B & W 20'' Sets with and without Shutters with Competitive Price & Effective After Sales Service. Ready Stocks available. For other Trade Enquires, Please Contact SALES MANAGER.

Registerd Office & Show-Room

**B-1 1st Floor, Dayakar Reddy Bldgs. opposite to Dist. Court, Nellore-524 003**

# వెంకటగిరి బి.డి.ఓ. పాపం ఇప్పుడు పండింది!

వెంకటగిరి బి.డి.ఓ. శ్రీ ఎం. వెంకటేశ్వర్లు పాపం పండింది. అవినీతి నిరోధక శాఖాధికారులు వెంకటగిరిలో నెల్లూరులో వున్న ఆయన ఇళ్లపై దాడిచేసి అక్రమార్జనకు సంబంధించిన పలు పత్రాలు, వివరాలు సేకరించినట్లు తెలుస్తూంది. అయితే అవినీతి నిరోధకశాఖాధికారులు ఈరోజు (31 తేది) వరకు వెంకటేశ్వర్లు జరిపి స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలకు సంబంధించి, ఏ సమాచారమూ ప్రకటించలేదు.

అనధికారికంగా తెలుస్తున్న వివరాలనుబట్టి, వెంకటేశ్వర్లుకు నెల్లూరులో రెండు ఇళ్ళున్నాయట. పెద్దమొత్తంలో బంగారు, డబ్బుకూడా దొరికిందట. ఎంతవరకు నిజమో తెలియదుగాని, ఆయన దగ్గర దాదాపు 7 లక్షల రూపాయల అక్రమఆస్తి వున్నట్లు తేలిందని వదంతిగావుంది.

అధికారిగా అత్యంత వివాదాస్పదుడు వెంకటేశ్వర్లు. నాలుగేళ్ళ క్రితం ఇందుకూరుపేటలో వున్నప్పటినుంచి అతను ఏ సమితికి వెళ్ళినా అక్కడ అల్లరే, ఆందోళనే! అవినీతిపరుడుగా ఆరోపణలకు గురికాకుండా ఎక్కడా తప్పించుకోలేదు. ఎందువల్లనో ఎంత అలజడిరేగినా, ఉన్నతాధికారుల అండ, ఆశీర్వాదం అతనికే లభించేవి. ప్రస్తుతం వెంకటగిరిలోకూడా సమితి అధ్యక్షుడు శ్రీ అల్లం ఈశ్వరయ్య, బి.డి.ఓ.పై తీవ్రమైన ఆరోపణ చేసి, మొరపెట్టుకోని అధికారిలేదు. కాని సాధించిన ప్రయోజనమూ లేదు. చివరకు ఎ.సి.బి. చేతిలో అతనిపాపం పండింది.

విచిత్రమేమిటంటే, ఈ దాడి గురించి ఇప్పటివరకు జి.ప. అధికారులకు వర్తమానమే లేదట; అందువల్ల చర్యలేదు.

## జిల్లావార్తలు

### గూడూరు కాలేజికి స్వంత లేబొరేటరీ

గూడూరు ప్రభుత్వ కాలేజిలో సైన్సు లేబరేటరీ నెలకొల్పడానికి, ఒక వదాన్యుడు భూరి విరాళం ఇచ్చాడు. అమెరికాలో వైద్యవృత్తిలోవున్న డాక్టర్ రాజశేఖరరెడ్డి అనే గుడూరీయుడు లేబరేటరీ నిర్మాణంకోసం రెండు లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చాడు. ఆయన శ్రీ నువ్వూరు రామలింగారెడ్డి కుమారుడు.

ఈ భవనానికి రాష్ట్ర ఉన్నతవిద్యాశాఖ డైరెక్టర్ శ్రీ జి. గోపాలకృష్ణ శంకుస్థాపించారు. సభను ప్రిన్సిపల్ శ్రీ కె. రామమోహనరావు అధ్యక్షించారు. కాలేజిలో చాలా లెక్చరర్ల పోస్టులు ఖాళీగా వున్నాయని, విద్యార్థులకు సిలబస్ పూర్తిచేయడం కష్టంగావుందని ప్రిన్సిపల్ చెప్పాడు. వెంటనే శ్రీ గోపాలకృష్ణ, ఖాళీలు నెలలోగా భర్తీచేస్తామన్నారు. సభలో, సబ్ కలెక్టరు శ్రీ వెంకటరమణ కూడా ప్రసంగించారు.

గూడూరు ప్రభుత్వ కాలేజి ఏర్పడి ఇప్పటికి 21 సంవత్సరాలైంది. ఇప్పటివరకు లేబరేటరీలేదు. విద్యార్థులు, కాలేజికి రెండుకిలోమీటర్ల దూరంలోవుండే సిరామిక్‌ఫ్యాక్టరీ లేబరేటరీలో ప్రాక్టికల్స్ చేసుకొనేవారు. ఇప్పుడు ఆబాధతప్పింది.

ఈ సందర్భంగానే, కాలేజీలో నూతనంగా నిర్మించనున్న కెమిస్ట్రీ బ్లాక్‌కు కూడా శంకుస్థాపన చేశారు. దీని నిర్మాణ వ్యయం [illegible] లక్షలు. యు.జి.సి. రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం ఖర్చు భరిస్తాయి.

### రోటరీ దొరలు

భారతీయుల ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు అధ్యయనం చేయడానికి, అమెరికాలోని అలబామా రోటరీక్లబ్ నుంచి ఇటీవల ఆరుగురు సభ్యులు గూడూరుకు వచ్చారు. 29తేది డి ఎన్ ఆర్ కమ్యూనిటీ హాలులో వారి పరిచయోత్సవం జరిగింది. శ్రీ పోలారెడ్డి అధ్యక్షించారు. రోటరీ గవర్నర్ శ్రీ

—కొరవ 8వ పేజీలో

# ఆర్టీసి వర్క్‌షాప్ తరలి పోతూందా?

నెల్లూరుకు మంజూరైన ఆర్ టి సి రీజనల్ వర్క్‌షాపును తిరుపతికి తరలించుక పోవడానికి పెద్దకుట్ర ఒకటి జరుగుతూందని తెలుస్తూంది. రీజనల్ వర్క్‌షాపువస్తే, కనీసం వెయ్యిమంది స్థానికులకు ఉద్యోగాలు దొరికే అవకాశం కల్గేదమేకాక. రాష్ట్ర ఆర్ టి సి పటంలో నెల్లూరుకు ప్రత్యేక ప్రాధాన్యత వస్తుంది.

నెల్లూరు, చిత్తూరు, ఒంగోలు జిల్లాలకు కలిపి ఈ వర్క్‌షాపును నెలకొల్పాలనే నిర్ణయం చాలాకాలం క్రితమే తీసుకున్నారు. అందుకు అనుగుణంగా గత ఆగస్టు 12తేదే నెల్లూరులోరీజనల్‌కార్యాలయం ప్రారంభించారు. రీజనల్ మేనేజర్‌తోపాటుగా, డిప్యూటీ ఛీఫ్ పర్సనల్ మేనేజర్, అకౌంట్స్ ఆఫీసర్, డిప్యూటీ ఛీఫ్ మెకానికల్ ఇంజనీర్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ తదితర ఉన్నతాధికారులందరినీ నియమించారు. వారికందరికీ ఆఫీసు గదులు ఏర్పాటు చేశారు, ఏసి గిసి వంటి ఆధునిక సౌకర్యాలతో వాటిని అందంగా అలంకరించారు.

ఇంకోకప్రక్క రీజనల్ వర్క్‌షాపు పెట్టడానికి కోటి రూపాయలలు అంచనాలతో సిద్ధంచేసి, 50 ఎకరాల స్థలంకోసం అన్వేషణ ప్రారంభించారు. కలెక్టరు ఇందుకు అనుకూలమైన రెండు స్థలాలు సూచించారు.

ఇంత తతంగం నడిచిన తర్వాత, ఇప్పుడు ఈ వర్క్‌షాపును తరలించే యత్నం చేయడం ఘోరం, దారుణం. ఈ ప్రయత్నానికి కారకుడు, ప్రేరకుడు, ముఖ్యమంత్రిగారి ముద్దులల్లుడైన చంద్రబాబు నాయుడట. ఆయన వత్తిడివల్లనే ఎప్పుడో పని ప్రారంభం కావలసిన వర్క్‌షాపు, నిల్చిపోయి వుందని తెలుస్తూంది.

సాధారణంగా ఎక్కడ రీజనల్ మేనేజర్ కార్యాలయం వుంటే, అక్కడే వర్క్‌షాపుకూడా వుండాలి. కరీంనగర్, విజయనగరం, విజయవాడ, కడప, హైదరాబాదులలో ఈ రెండూ కలిసే వున్నాయి. మరి ఒక్క నెల్లూరు విషయంలో మాత్రం రెండింటినీ వేర్వేరు చేయడం అన్యాయం కదా!

అదీగాక ప్రకాశం, చిత్తూరు జిల్లాలకు నెల్లూరైతేనే అందుబాటు, కూడలిప్రదేశం. తిరుపతి అంటే అందరికీ అసౌకర్యమే.

....కొరవ 8వ పేజీలో

**వెయ్యి మందికి ఉద్యోగాలిచ్చే సంస్థ- జిల్లా నాయకులారా, జాగ్రత్తపడండి!**


# శుభాకాంక్షలు





తెలుగుదేశ రథసారథి

ఆరుకోట్ల ఆంధ్రుల ప్రియతమ నాయకుడు,

## శ్రీ ఎన్.టి. రామారావు

గారిచే

రాష్ట్ర యువశక్తి ఛైర్మెన్‌గా నియమితులై

**27-1-1986** తేదిన పదవీబాధ్యత స్వీకరించిన

మన యువనాయకుడు, అన్నగారి అభిమాన పుత్రుడు

పట్టుదలతో ఏ పనినైనా సాధించగల సమర్థుడు

## శ్రీ టి. రమేష్‌రెడ్డి గారికి

మా హృదయపూర్వక శుభాకాంక్షలు

శ్రీ రామా వైన్స్,
ప్రొప్రయిటర్ టి. దామోదర్
సుబేదారుపేటరోడ్డు-నెల్లూరు.

లక్ష్మీ స్వీట్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు.

# శివారెడ్డి పద్యాలు

మంత్రి రామారావు

మంత్రి రామారావు మాటంటె శిలిరాత
వర్తి ద్యాగమూర్తి వంటివాడు
కోట్లు దిమురొచ్చు క్రమ్మరిస్తున్నాడు
ఎమురిలేనిదెయ్యి, ఎవరిసాత్తు?

పదవీకోసం ఎన్నిపాట్లుబడినాడుతాను
ఎంతటోడు గద్దెనెక్కినాక
పైకివెళ్ళినాక పరిపాటి ఋరితప్ప
క్రిందరాడు. ఋప్పుడుందరింతె!

తెర్వగట్టినాడు దిర్వుబట్టిగాడు
చిన్న పెద్దమర్వ, అన్నిదెలిసి
బయట కాంగ్రెసోరు ఉదర్యమునదెళ్ళి
గద్దెదిగిరి, ఆత్మశుద్దికాస్తి!

సితినిష్టమీద నిజబద్ధ ప్రతివాడు
యీ దినాల్లో ముందు రెప్పడురాడు
కట్టుతెరుచుకొని కలమేలుకోవాలి
నీతినిష్టవదలి నిలబడాలి.

ఉరిశిక్ష

అందరమనురంచి చింకస్తె సక్రాన్ని
సిక్కు బారికోసు సిగ్గుకరము
చిత, కోర్టు వాంకిచ్చింది వురిశిక్ష
పాపరీతి. కొర్టిపరిపమెంటు!

ఎవ్వరానవీలు? ఎవడండి ఆ న్యాయ
వాడి? కన్నకొడుకుమీద కేసు
మోపుపాడినాడు మాటకాసిందాడు
అయోధ్యరామచంద్ర! అన్నిదెలిసి!

అడపోలీసు

ఏడసుంచొతెచ్చి అడపోలీసొళ్ళ
రక్షమడవిడితె రాత్రిపగలు
కొండిబాయమూక కోలాటమేస్తుంది
దార్ని వస్తుపోతు గుటకవేస్తు!

ఉత్తర్వ్యక్రియలు

కల్గిరంద్రిపోతె తలకొర్వివెడతారు
చిత్తలంతెగాని దర్మవేల
కొంది సెలవుచేయి కొడుకులెవరుంటారు
ఋప్పుడిదినాల్లో తప్పగుంద్ర!

## జిల్లావార్తలు

(5వ పేజీ కొరవ)

తారాచంద్ దుగార్, శ్రీ కేశవరావు తదితరులు మాట్లాడారు. శ్రీ తి. దశరథరామిరెడ్డి వందనాలు చెప్పారు.

సభచివర జాతీయగీతాలాపన - ఆమె కేక బొరలు ఒక్కగొంతుతో శ్రావ్యంగా పాడితే, జనగణమన పాఠానికి మనవారికి చేతకాలేదు. బిడియపడుతూ, బెదురుతూ, గొణుగుతూ గార్దభకచేరి చేశారు. సిగ్గు! సిగ్గు!!

### చెక్కుల ఫోర్జరీ

గూడూరు సబ్ కలెక్టర్ ఆఫీసుకు చెందిన రెండు చెక్కులు ఫోర్జరీ చేసి, 15 వేలు డ్రా చేసుకున్నారట. చాలా తెలివిగా జరిగింది మోసం. ముందుగా చెక్కుపుస్తకంనుంచి రెండుఖాళీచెక్కులు తస్కరించారట. వాటిని సంబంధిత సిబ్బంది గమనించలేదని. వ్రాసేపరదు ఉన్న తర్వాత, గుట్టుచప్పుడు కాకుండా బ్యాంకుకు వెళ్ళి, దొంగసంతకాలతో 15 వేలు డ్రా చేశారట. ఈ ఫోర్జరీ జరిగి నాలుగైదు నెలలు గడచిపోయింది. చెక్కుల తనిఖీలోకాని వాస్తవం కనిపెట్టలేక పోయారు.

గతంలో అక్కడ పనిచేసిన బి. వి. శేషగిరి శర్మ అనే ఉద్యోగిపై పోలీసుకు సందేహమట, అతడ్ని అనుమసముద్రం పేటకు బదలీచేసి ఏడునెలలైపోయింది. దొంగలుపడ్డ ఆరునెలలకు కుక్కలు మొరిగాయన్న సామెత గుర్తుకువచ్చిందా?

### వెంకటగిరి బ్యాంకు

సిండికేట్ బ్యాంకు ఇటీవల ఖాతాదారుల సమావేశం జరిపింది. డివిజనల్ మేనేజర్ శ్రీ ఎం. ఎస్. పాయ్ అధ్యక్షించారు. ఖాతాదార్ల సూచనపై, బ్యాంకును పెద్ద భవనంలోకి మారుస్తామని మాట ఇచ్చారు.

### అయ్యవారిని దండించిన ఏడోతరగతి విద్యార్థి

కాలవైపరీత్యమనండి, కాలమహిమ అనండి-పాపం వెంకటగిరి అప్పర్ ప్రైమరీస్కూలు అయ్యవార్లు, పిల్లలచేత దెబ్బలుతింటున్నారు. ఏడవతరగతి చదివే ఒకపిల్లవాడిని ఒక అయ్యవారు అల్లరిచేయవద్దని మందలించాడట: ఈ అవమానం సహించలేక ఆ పిల్లవాడు అమాంతం అయ్యవారిపైపడి కొట్టాడట.

తర్వాత ఇంకొకరోజు హిందీటీచరుకు కూడా ఇటువంటిదే జరిగిందట. పాపమా ఉపాధ్యాయుడు వెళ్లిపోతున్నారు.

ఇదేమి ధోరణి అని ఆ పిల్లవాడిని అడిగితే, 'చిరంజీవి' అన్నట్టే చేస్తాడు సినిమాలలో అని జవాబిచ్చాడట. కొరా!

### అలగానిపాడు వార్షికోత్సవం

కోవూరు తాలూకా అలగానిపాడు గ్రంథాలయ వార్షికోత్సవం ఇటీవల జరి

-కొరవ 7వ పేజీలో

## నామాట

(2వ పేజీ కొరవ)

మంత్రి అయితే, పోయి పలకరించి రావడానికి పాడు తెలుగుదేశం పడనివ్వదు కదా! అట్లని కాంగ్రెసుతో సంబంధాలు కోల్పోతే, ముందుముందు నష్టం, కష్టం.

ఈ సమస్యకు ఆయన చక్కటి పరిష్కారమార్గం కనుగొన్నారు. శివశంకర్‌ను ఢిల్లీలో తనపనుపున కలసి, శుభాకాంక్షలు చెప్పిరావడానికి నెల్లూరునుంచి పెద్ద బృందాన్నే ఢిల్లీకి పంపారు. ఈ 'ప్రతినిధివర్గానికి' నాయకుడు గంగాధర్ గారికి స్వయాన అల్లుడే!

బ్రతకనేర్చినవారి గతులు మార్చడం ఎవడబ్బతరం?

* * *

నెల్లూరులో దోమల బాధ చెప్పనలవి కాకుండా వుంది. చీకటిపడితే చాలు-ఝుమ్మని ముసురుకుంటున్నాయి. ఫ్యాన్లు గీన్లు వాటిముందు బలాదూర్. దోమతెరలే శరణ్యమౌతూంది.

స్తోమత కలిగినవారు సరే, దోమతెరలు కొనుక్కుంటారు: లోపల దూరి నిద్రపోతారు. ఏమీలేనివారి సంగతేమిటి? కాలువ కట్లమీద, మురికి వాడలలో నివసించే గుడిసెవాసుల గతేమిటి? చాలీచాలని కొంపల్లో, ఇరుకు బొంతలే ఈ నిర్భాగ్యులు దోమలబాధ తప్పించుకునే మార్గమేమిటి?

ఈ దేశంలో అసంఖ్యాకమైన ప్రజలకు సుఖంగా బ్రతికే రాత ఎటూలేదు. కనీసం సుఖంగానిద్రపోయే అవకాశమైనా కల్పించలేరా?

దోమల విషయంలో మునిసిపాలిటీ వారు ప్రజారోగ్యశాఖమీద, ప్రజారోగ్యశాఖ మునిసిపాలిటీపైన నెపంతోసి తప్పించుకుంటున్నారు. పౌరులకు కావలసింది బాధ్యత ఎవరిదన్నది కాదు. బాధ తొలగాలన్నదే. మునిసిపల్ ప్రభువులు దోమలను ఏరిఏరి చంపాలనిలేదు. ఉత్పత్తి కేంద్రాలైన హీనంగా వున్న రోడ్లను శుభ్రంగా పెడితేచాలు. దోమలు వాటంతట అవే నివారణౌతాయి.

## ఆర్టీసి

(5వ పేజీ కొరవ)

పైగా తిరుపతి పారిశ్రామికంగా శరవేగంతో అభివృద్ధి చెందుతూంది. నెల్లూరే ఎదుగుబొదుగూ నోచుకోని పట్టణం. ఆ దృష్టితో చూసినా, వర్క్‌షాపు నెల్లూరికే రావడం న్యాయం.

జిల్లామంత్రి, ఎమ్మెల్యేలు ఆర్.టి.సి. అధికారులను ఒప్పించి ముఖ్యమంత్రిని మెప్పించి వర్క్‌షాపు తరలిపోకుండా కాపాడవలసి అవసరంవుంది. ✶





# అభినందనలు

యువకుడు, ఉత్సాహవంతుడు, ప్రజాసమస్యలపై
నిరంతరం పోరాటంసాగిస్తున్న కార్యదీక్షాపరుడు
యువనాయకుడు

## శ్రీ తాళ్లపాక రమేష్‌రెడ్డిగారిని

రాష్ట్ర యువశక్తి ఛైర్మెన్‌గా
ఆరుకోట్ల ఆంధ్రుల ప్రియతమ నాయకులు మన ముఖ్యమంత్రి

### శ్రీ యన్. టి. రామారావుగారిచే

నియమింపబడి 27-1-1986 తేది పదవీబాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భమున
మా హృదయపూర్వక అభినందనలు

**శ్రీ ప్రియా వైన్స్**
బెకపోస్టు ఎదురుగా, వెంకటేశ్వరపురం, నెల్లూరు.
ప్రొప్రయిటర్: యన్. రాజేంద్ర ప్రసాద్.

**జాలీ ఫ్రెండ్స్ అసోసియేషన్**
టి. పిచ్చిరెడ్డి. కె. సురేంద్ర, టి. ఆర్. రాఘవ,
వై. చిట్టిబాబు, యన్. రవీంద్రప్రసాద్‌బాబు, పి. మునిప్రసాద్.

